


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified



aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000



JANUARY 07-13, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. M.James Stephen

సంపుటి : 2 | సంచిక : 100 | పేజీలు : 4


# అవధుల్లేని.. యువజనోత్సాహం..!

- ఉత్సాహంగా సాగిన 2024 సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్
- వెల్లువిరిసిన దక్షిణాది సాంస్కృతిక కళావైభవం
- అదిరే ఆతిథ్యం అందించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం
- ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన.. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (కొట్టాయం)
- అట్టహాసంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవం
















వివరాలు 2లో

ఏయూను సందర్శించిన

## రూసా ప్రాజెక్ట్ డైరెక్టర్



**ఏయూ న్యూస్, జనవరి:** రూసా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పోల భాస్కర్ ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఏయూలో రూసా 2.0 పథకంలో భాగంగా నిర్మించిన ఎలిమెంట్ భవనంతో

తరువాయి 3 లో

## ఏయూలో వెస్ట్రన్ ఆస్ట్రేలియన్ కార్నర్



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వెస్ట్రన్ ఆస్ట్రేలియన్ కార్నర్ ఇటీవల ప్రారంభ మైంది. ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత, యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రో చాన్సలర్ జెన్నిఫర్ హెూవెల్ సంయుక్తంగా దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య కె. సమత మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది, ప్రయోగశాలలు, గ్రంథాలయం వంటి వసతులను కలిగివుందన్నారు. ఏయూలో 58 దేశాలకు చెందిన 1,084 మంది విదేశీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. వీరికి అవసరమైన హాస్టళ్లు, వసతులను కల్పించామన్నారు. సుందర నగరం విశాఖ పర్యాటకులకు స్వర్గధామంగా ఉందన్నారు. జెన్నిఫర్ హెూవెల్ మాట్లాడుతూ విభిన్న రంగాల్లో ఏయూతో కలిసి పని చేస్తామన్నారు. రెండు వర్సిటీలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఓఎస్డీ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఏయూలో నిర్వహిస్తున్న కోర్సులు, వసతులు, విదేశీ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు తదితర అంశాలను ఆస్ట్రేలియన్ ప్రతినిధులకు వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఏయూలో సమర్ధంగా నిర్వహిస్తున్న అమెరికన్ కార్నర్ పనితీరు, నిర్వహించిన కార్యక్రమాలను వెల్లడించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొని రెండు వర్సిటీల ప్రతినిధులను అభినందించారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా ఇన్వెస్ట్మెంట్ అండ్ ట్రేడ్ కమిషనర్ (ఇండియా–గల్ఫ్) నషీద్ చౌదరి, ఎడ్యుకేషన్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఆంటోని జోసెఫ్, ఏయూ ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.కె.భట్టి, ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య జేంద్రప్రసాద్, ఆచార్య నరసింహారావు, ఆచార్య శశిభూషణరావు. ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.












# అవధుల్లేని... యువజనోత్సాహం..

**ఏయూ న్యూస్, జనవరి:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ(ఏఐయూ) , ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఏయూ వేదికగా నిర్వహించిన 37వ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ (యూనిఫెస్ట్) 2023-24 ఆద్యంతం ఉత్సాహ భరితంగా జరిగింది. దక్షిణ భారత సాంస్కృతి, సాంప్రదాయాలతో పాటు కళల వైభవాన్ని చాటిచెప్పింది. ఈ నెల 5వ తేదీన ఏయూ వేదికగా ప్రారంభమైన ఈ ఫెస్టివల్ 9వ తేదీ వరకు సాగింది. ప్రారంభ వేడుకలో భాగంగా నిర్వహించిన కల్చురల్ ర్యాలీలో ప్రదర్శనలు అంబరాన్నంటాయి. దక్షిణ భారతదేశంలోని ఆయా విశ్వవిద్యాలయాలు ఆయా రాష్ట్రాల సాంస్కృతిని, సాంప్రదాయాలను ప్రతిభంభిస్తూ ప్రదర్శనలు చేశాయి. తొలుతా ఈ ర్యాలీని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ టెక్నికల్ అబ్జర్వర్ మనీష్ జంగ్రా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఫెస్ట్ కన్వీనర్ ఆచార్య ఎన్.విజయమోహన్ తదితర ఉన్నతాధికారులతో కలిసి జెండాను ఊపి ప్రారంభించారు.


6వ తేదీన ప్రారంభ వేడుకతో ఫెస్ట్ కార్యకాలాపాలు ప్రారంభం కాగా 9వ తేదీ వరకు నిర్విరామంగా పలు కేటగిరిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరి, తెలంగాణ నుంచి 23 విశ్వవిద్యాలయాలకు చెందిన 800 మంది విద్యార్థులు హాజరయ్యారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్, సాగరిక ఏసీ సమావేశ మందిరం-1, 2, ఏయూ స్కూల్ ఆఫ్ బిజినెస్ వేదికగా ఈ కల్చురల్ కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు తమ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభంభించేలా కళలను ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత వాయిద్యాల ప్రదర్శనతో పాటు నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు వివిధ కేటరిల్లో చక్కని చిత్రాలు గీసి అలరించారు. నటన , డాన్స్, సంగీతం, గానం ఇలా అనేక అంశాల్లో వారి ప్రతిభను ఆవిష్కరించారు. ఒక యూనివర్సిటీతో మరో యూనివర్సిటీ విద్యార్థులు పోటీ పడి ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ఫెస్ట్‌కు ఆచార్య ఎన్.విజయమోహన్ కన్వీనర్‌గా వ్యవహరించగా, ఆచార్య పల్లవి, ఆచార్య యుగంధర్, ఆచార్య ఇమ్మానియేల్‌రాజు, ఆచార్య బెన్ని, ఆచార్య హనుమాన్ వివిధ వేదికల వద్ద కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. దాదాపు 19 మంది న్యాయ నిర్ణేతలు ఈ కార్యక్రమాలను వీక్షించి ఫలితాలను విడుదల చేశారు.












# ఈ వారం డాక్టరేట్లు



## సాంబశివరావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి కె.సాంబశివరావుకు డాక్టరేట్ లభించింది. ఏయూ జర్నలిజం అండ్ మాస్ కమ్యునికేషన్ విభాగంలో ' పాపులర్ తెలుగు రేడియో డ్రామాస్ - యాన్ ఎనలాటికల్ స్టడీ' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత చేతుల మీదగా సాంబశివరావు వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య చల్లా రామకృష్ణ పర్యవేక్షణలో సాంబశివరావు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సాంబశివరావుకు అభినందనలు తెలియజేశారు.

## ఇందుకి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి ఇందుకి డాక్టరేట్ లభించింది. ఏయూ ఇంగ్లీష్ విభాగంలో 'ఏ ప్రోబీ ఇన్ టూ ద సైకోచి ఆఫ్ ద కాంటెంపరరీ ఉమెన్ - ఏ స్టడీ ఆఫ్ జైశ్రీ మిశ్రాస్ నవల్స్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత చేతుల మీదగా ఇందు వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య సాల్మన్ బెన్నీ పర్యవేక్షణలో ఇందు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు ఇందుకి అభినందనలు తెలియజేశారు.

## లక్ష్మీ చరణ్‌కి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థిని జె. లక్ష్మీచరణ్‌కు డాక్టరేట్ లభించింది. న్యాయ కళాశాల ఆచార్యురాలు కె.సీతామాణిక్యం పర్యవేక్షణలో ' ఏ స్టడీ ఆన్ ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రేప్ లాస్ ఇన్ ఇండియా విత్ రిఫరెన్స్ టు మెడికల్ అండ్ ఫోర న్సిక్ ఏస్పెక్ట్స్ - ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్' అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను ఆమెకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ ఇన్చార్జి వీసీ ఆచార్య కె.సమత నుంచి ఆమె వీసీ కార్యాలయంలో డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. తన పరిశోధనలో భాగంగా లక్ష్మీచరణ్ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన 100 లైంగిక దాడులకు సంబంధించిన కేసులను అధ్యయనం చేశారు. ప్రాథమిక దశలో సాక్ష్యాలను సేకరిం చడం, వైద్యుల నివేదికలు, ఫోరన్సిక్ నిపుణుల నివేదికలు తీర్పులను ప్రభావితం చేసిన విధానాలను అధ్యయనం చేశారు. రేప్ చేసిన వారికి శిక్షలు పడటానికి వైద్యుల నివేదికలు, ఫారన్సిక్ రిపోర్టులు ఎంత ప్రభావవంతంగా పని చేస్తాయి, వైద్యులు నివేదికలు ఇచ్చే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను తన పరిశోధనల ద్వారా వివరించారు.

## ఏయూను సందర్శించిన రూసా ప్రాజెక్ట్ డైరెక్టర్



మొదటి పేజీ తరువాయి

పాటు పలు భవనాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏయూ సొంతంగా పర్యవేక్షణ జరుపుతూ అత్యంత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలు చేయడాన్ని అభినందించారు. ఏయూ జరిపిన నిర్మాణాలను ఇతరులకు సైతం ఆదర్శంగా నిలుస్తాయన్నారు. అనంతరం ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమతతో ఆమె కార్యాలయంలో డాక్టర్ పోల భాస్కర్ సమావేశమయ్యారు. రూసా నిధు లను సద్వినియోగం చేస్తూ ఏయూ చేసిన పటిష్ట నిర్మాణాలపై సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో మిగిలిన రూసా బిల్లులకు సంబంధించిన నిధులను సైతం విడుదల చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏయూ తరఫున డాక్టర్ పోల భాస్కర్‌ను వీసీ ఆచార్య కె.సమత సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య వి.కృష్ణమోహన్, డీన్ ఆచార్య కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రీడింగ్‌రూమ్‌ని పరిశీలించిన రిజిస్ట్రార్



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం రీడింగ్ రూమ్‌ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఇటీవల సందర్శించారు. రీడింగ్ రూమ్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురు విద్యార్థులతో మాట్లాడి, పరీక్షకు సన్నద్ధమవుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రంథాలయం, రీడింగ్ రూమ్‌లలో నూతనంగా ఏర్పాటు చేసిన సవతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు రిజిస్ట్రార్ మార్గనిర్ధేశం చేశారు.

## ముఖ్యమంత్రి ఆకాంక్షలను సాకారం చేస్తాం




**ఏయూ న్యూస్, జనవరి:** ముఖ్య మంత్రి ఆకాంక్షలను సాకారం చేస్తూ ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్నామని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంచార్జి ఉపకులపతి ఆచార్య కె.సమత అన్నారు. ఇటీవల వీసీ కార్యాలయంలో వర్సిటీ అధికారులు, డీన్‌లతో ఆచార్య కె.సమత సమావేశమయ్యారు. విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి పనిచేస్తున్నారని, ప్రతీ కుటుంబం నుంచి ఉన్నత విద్యవంతులు రావాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారని ఆచార్య సమత అన్నారు. దీనిని సాకారం చేసే దిశగా విశ్వవిద్యాలయంలో పటిష్ట బోధన వ్యవస్థతో నాణ్యవంతమైన విద్యను అందించడం జరుగు తుందన్నారు. ఇటీవల ఏయూను సందర్శించిన బంగ్లాదేశ్ దౌత్య అధికారి ఏయూలో పటిష్ట బోధన వ్యవస్థను కలిగి ఉండటం పట్ల ప్రశంసించారన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం అభివృద్ధికి దోహదపడే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి సమర్ధవంతంగా నిర్వర్తిస్తామని ఆమె అన్నారు. ఈ ప్రక్రియలో అందరి సహకారం,సూచనలు స్వీకరించి సమిష్టిగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతికి బాటలు వేస్తామని ఆమె చెప్పారు.



## ఏయూ భూముల పరిరక్షణకు చర్యలు

**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. గురువారం మద్యాహ్నం ఆయన మధురవాడ దగ్గర నగరంపాలెంలో ఉన్న ఏయూ భూములను ఆకస్మికంగా తనిఖీ చేసి, పరిశీలించారు. రిజిస్ట్రార్ వెంట యూనివర్సిటీ ఇంజనీర్ ఆర్.శంకర రావు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ ఖాన్, ఇంజనీరింగ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంపాలెంలో ఏయూకు సంబంధించిన భూమిని, గతంలో ఇక్కడ భౌతిక శాస్త్ర సంబంధ పరిశోధనలకు ఉపయుక్తంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించారు. తక్షణం ఈ స్థలం చుట్టూ గోడ నిర్మించాలని,దీనికి సంబంధించిన పనులను ప్రారంభించాలని యూనివర్సిటీ ఇంజనీర్‌ని ఆదేశించారు. అదే విధంగా ఈ ఖాళీ స్థలంలో అపరిచితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.అలాంటి వారిపై క్రిమనల్ చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనధికార వ్యక్తులు ఏయూ స్థలాలలోనికి ప్రవేశించరాదన్నారు. అదే విధంగా ఏయూ స్థలాల చుట్టూ రక్షణ గోడల నిర్మాణం, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి సంబంధించిన అంగుళం భూమిని కూడా అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామన్నారు. వీటిని విశ్వవిద్యాలయ అవసరాలకు అనుగుణంగా ఉపయుక్తంగా నిలుపుతామన్నారు. ఏయూ ఆస్తులను ఆక్రమించినా, ఆక్రమించాలని ప్రయత్నించినా వారిని ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




# ఓవరాల్ ఛాంపియన్‌గా మహాత్మగాంధీ విశ్వవిద్యాలయం












**ఏయూ న్యూస్, జనవరి:**

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను మహాత్మగాంధీ యూనివర్సిటీ(కొట్టయాం) సాధించింది. గత 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు 37వ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్ట్ (యునిఫెస్ట్ 2023-24) యువభేరి ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా జరిగిన విషయం తెలిసిందే. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ముగింపు వేడుకలకు ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె.సమత మాట్లాడుతూ వైవిధ్య సంస్కృతులకు భారత్ నిలయమన్నారు. విద్యార్థులు సమగ్ర వికాసానికి, ప్రగతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు. బృంద స్ఫూర్తితో సాగుతూ విజేతలుగా నిలవాలన్నారు. విజయం సాధించడంకంటే పోటీలో నిలవడం ఎంతో ప్రధానమన్నారు. విద్యార్థుల్లో భావనైపుణ్యాలు పెంపొందించుకోవడానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ వేడుకలు స్థానం కల్పిస్తాయన్నారు. సానుకూల దృక్పథం కలిగి ఉండటం, సృజనాత్మకంగా పనిచేయడం, ఆవిష్కరణలు చేసే తత్వం, సమిష్టిగా పనిచేయడం అలవరచుకోవాలని యువతకు సూచించారు. ఇటువంటి బృహత్ కార్యక్రమాలు ఎన్నో ఏయూ ఎంతో అద్భుతంగా నిర్వహిస్తూ ఘన చరిత్రను సృష్టించిందన్నారు. ఏయూపై ఏఐయూ ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను సమర్ధవంతంగా ఏయూ నిర్వర్తిస్తోందన్నారు. శ్రేష్టతకు ప్రతిరూపంగా ఏయూ నిలుస్తుందన్నారు.

ఏఐయూ అబ్జర్వర్ డాక్టర్ మనీష్ జంగ్ర మాట్లాడుతూ యువభేరి పేరును సార్ధకం చేసే విధంగా కార్యక్రమాలను ఏయూ నిర్వహించిందన్నారు. ఏఐయూ తరపున ఏయూ అధికారులకు అభినందనలు తెలిపారు. ఇక్కడ ప్రదర్శనలిచ్చిన యువత జాతీయ స్థాయిలో, సినిమా రంగంలో అత్యుత్తమ స్థానాలకు వెళతారన్నారు. జాతీయస్థాయి పోటీలలో మరింత సామర్ధ్యాలతో పోటీ పడాలని విద్యార్థులకు సూచించారు. ఈ పోటీలలో పాల్గొన్న 10 మంది యువతకు బాలీవుడ్‌లో పాడే అవకాశాలు లభించాయన్నారు.

ఏయూ వీసీ సూచనలతో అధికారులు పనిచేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విధానం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్,ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, కల్చరల్ కో- ఆర్డినేటర్ ఆచార్య ఎన్.విజయ్‌మోహన్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య పి.సునీత ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓవరాల్ చాంప్ ఎంజీ యూనివర్సిటీ...:

సౌత్ జోన్ కల్చరల్ ఫెస్ట్ ఓవరాల్ చాంఫియన్‌గా మహాత్మగాంధీ యూనివర్సిటీ(కొట్టయాం) నిలచింది. రెండవ స్థానంలో యూనివర్సిటీ ఆఫ్ కేరళ, మూడవ స్థానంలో శ్రీ శంకరాచార్య యూనివర్సిటీ, నాల్గవ స్థానంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కేరళ, ఐదవ స్థానంలో కొచ్చిన్ యూనవర్సిటీలు నిలిచి సత్తా చాటాయి. దక్షిణ భారత సాంస్కృతికి , కళావైభవానికి ఈ యువజనోత్సవం అద్దం పట్టింది. ఫైన్ ఆర్ట్సులో మహ్మాత్మాగాంధీ యూనివర్సిటీ, శ్రీ శంకరాచార్య యూనివర్సిటీలు తొలిస్థానంలో నిలవగా ఏయూ ద్వితీయస్థానంలో నిలిచి సత్తా చాటింది. మ్యూజిక్ కేటగిరిలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం విజేతగా నిలవగా, యూనివర్సిటీ ఆఫ్ కేరళ ద్వీతియస్థానంలో నిలిచింది. డాన్స్‌లో శ్రీ శంకరాచార్య యూనివర్సిటీతో తొలిస్థానాన్ని, కొచ్చిన్ యూనివర్సిటీ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. నటన ప్రదర్శనలో యూనివర్సిటీ ఆఫ్ కేరళ తొలిస్థానంలోను మహాత్మాగాంధీ యూనివర్సిటీ ద్వితీయ స్థానంలోను నిలిచాయి. ముగింపు వేడుకలో క్రీడాంశాలు వారీగా, విభాగాల వారీగా బహుమతులను ఇన్‌ఛార్జ్ వీసీ ఆచార్య కె.సమత ప్రధానం చేశారు.

ఫెస్టివల్ నిర్వహణ పట్ల ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రశంసలు లభించాయి. నిర్వహణ విధానం, వసతి, భోజన సదుపాయాల కల్పనతో పాటు వేదికల వద్దకు విద్యార్థులను తీసుకురావడానికి వాహనాలు ఏర్పాటు పట్ల విశ్వవిద్యాలయాల మేనేజర్లు, విద్యార్థులు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో వేదికపై యూనివర్సిటీ ఆఫ్ కేరళ విద్యార్థుల శబ్ధ, స్వర శక్తిని చాటుతూ సాంప్రదాయ వాద్యాలతో చేసిన స్వర విన్యాసం, కె.ఎల్ యూనివర్సిటీ విద్యార్థులు గిటార్, వీణ, డ్రమ్స్‌తో చేసిన జుగల్బందీ, ఎం.జి యూనివర్సిటీ, కేరళ యూనివర్సిటీ, శంకరాచార్య యూనివర్సిటీ విద్యార్థులు సంయుక్తంగా చేసిన శాస్త్రీయ సంగీత గాత్ర కచేరీలు విశేషంగా ఆహూతులను ఆకట్టుకున్నాయి.










Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422